# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 17 జనవరి 2025

Digital Edition




## గురుకులాల భోజనం

### అమ్మ వంటను గుర్తుచేయాలి

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి సీతక్క చెప్పారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని తెలంగాణ సంక్షేమ రెసిడెన్సియల్ గురుకుల విద్యాలయంలో గురువారం నిర్వహించిన సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. గురుకులాల్లో పదేళ్లుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కొందరి రాజకీయ స్వార్ధానికి ఉపా?ధ్యాయులు సమిధలుగా మారవద్దని సూచించారు. గురుకులాల వసతి గృహాల్లో అందిస్తున్న భోజనం అమ్మ చేతి వంటను గుర్తుకు చేసేలా ఉండాలన్నారు. కలుషిత ఆహార ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.



## జగన్ కంచుకోటను టార్గెట్ చేసిన పవన్...

ప్రజా గొంతుక డెస్క్ జగన్మోహన్ రెడ్డికి కంచుకోటగా ఉన్నటువంటి రాయలసీమపై పవన్ కళ్యాణ్ చంద్రబాబు పూర్తిస్థాయిలో దృష్టిస్తారించారు. ఎలాగైనా ఈ రాయలసీమ జిల్లాలలో తమ పార్టీని మరింత పటిష్ఠం చేసుకుని జగన్మోహన్ రెడ్డిని భారీగా దెబ్బ కొట్టాలని పక్క పథకాలు కూడా రచిస్తున్నారు. అభివృద్ధి పేరుతో చంద్రబాబు సీమవాసుల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాయలసీమ కూటమికి అడ్డాగా మారబోతుందా.? ఆ నాలుగు జిల్లాల్లో వైసీపీని కోలుకోకుండా చేయడంలో బాబు, పవన్ సక్సెస్ అవుతారా అంటే అవునని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికలలో సీమ జిల్లాలలో కూడా కూటమి పార్టీకి అద్భుతమైన మెజారిటీ సీట్లు వచ్చాయి. అయితే ఇక్కడ ఇదే తరహాలో తమ పార్టీని కొనసాగించాలని ఏమాత్రం పట్టుకోల్పోకుండా ఉండాలి అంటే జగన్మోహన్ రెడ్డిని దెబ్బ కొట్టాలని పథకాలు రచిస్తున్నారు. రాయలసీమలో తిరిగి పట్టు సాధించి నెల్లూరు, ఒంగోలులో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకున్నా..కోస్తా జిల్లాల్లో ఏ మాత్రం అనుకూలత పెరిగినా మరోసారి జగన్ సీఎం అవడం గ్యారెంటీ అనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బీసీ రాజ్యాన్ని నిలబెడదాం..

ప్రజా గొంతుక డెస్క్ రెడ్డి రాజ్యం పడకోడుదాం బీసీ రాజ్యాన్ని నిలబెడుదాం అని ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ లో కేఏ పాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..వరంగల్ లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడ్డుకున్నారు అని, రెడ్డి రాజ్యం పడకోడదం బీసీ రాజ్యాన్ని నిలబడదాం అని అన్నారు. ప్రజా శాంతి పార్టీ లో చేరండి 100రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అని, సదాశివపెటను అభివృద్ధి చేసినట్లు వరంగల్ ను కూడా అభివృద్ధి చేస్తా అన్నారు.



## కోటి మంది కార్యకర్తల పార్టీ టీడీపీ !

ప్రజా గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీని కార్యకర్తల పార్టీగా చెప్పుకుంటారు. లీడర్లు పార్టీని వీడిపోతారు కానీ కార్యకర్తలు మాత్రం పార్టీతోనే ఉంటారు. ఇప్పుడు ఆ కార్యకర్తల బేస్ టీడీపీకి కోటి మందికి చేరింది. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే సభ్యత్వం నమోదు ఈ సారి రికార్డు స్థాయిలో నమోదు అయింది. పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి రెండేళ్లకోసారి సభ్యత్వం నిర్వహిస్తున్నారు..కానీ ఈ స్థాయిలో నమోదు కావడం ఇదే మొదటి సారి. నారా లోకేష్ పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో మానిటర్ చేశారు. చాలా నియోజకవర్గాల్లో లక్షకుపైగా సభ్యత్వాలు అయ్యాయంటే చిన్న విషయం కాదు. టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలో సభ్యత్వ పుస్తకాలను పంపేవారు. వాటిని నింపడానికి బద్ధకించి చాలా మంది పక్కన పడేశారు. అయితే నకిలీ సభ్యత్వాలు పెద్ద ఎత్తున నమోదు చేసేవారు. సభ్యత్వం రుసుంను తామే కట్టేవారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకోవడానికి ఓటర్ కార్డు నెంబర్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అంటే.. సభ్యత్వం తీసుకునేవారు ఖచ్చితంగా ఓటర్ అయి ఉంటాడు. తెలంగాణలోనూ టీడీపీ కార్యకర్తల సంఖ్య పదిహేను లక్షలుగా నమోదు అయింది. అక్కడ యంత్రాంగం దాదాపుగా లేదు. అయినా పార్టీపై అభిమనంతో ఆన్ లైన్ లో సభ్యత్వం తీసుకునే వాళ్లే ఎక్కువ. మొత్తంగా టీడీపీ ని కార్యకర్తలు తమ భుజంపై మోస్తున్నారు. వారి సంక్షేమాన్ని.. రాష్ట్ర అభివృద్ధిని టీడీపీ నాయకత్వం ప్రయారిటీగా తీసుకుని పని చేస్తోంది. ఓ రాజకీయ పార్టీ ఇంత క్రమబద్ధంగా పని చేయగలగడం.. ప్రజాస్వామ్య గొప్పతనం. ఇలాంటి పార్టీలే ఎక్కువ కాలం ప్రజల గుండెల్లో ఉంటాయి.



## తెలంగాణ పథకాలు చూసి ఇక్కడగెలిపించండి..

ప్రజా గొంతుక డెస్క్ రెండు రోజులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. నిన్న ఏఐసీసీ ఇందిరా గాంధీ భవన్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం.. నేడు ఢిల్లీ వేదికగా కీలక ప్రెస్‌మీట్ నిర్వహించారు. సందర్భంగా ఢిల్లీ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. వచ్చే నెలలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే ఇక్కడ ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ ఎన్నికలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తాము ఇచ్చిన గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని రేవంత్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా మరో రెండు హామీలను ఇచ్చింది. ప్రజలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీలకు సంబంధించిన పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఢిల్లీకి నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ ఏం చేశారని నిలదీశారు. వారిద్దరూ వేరువేరు కాదని, ఇద్దరూ ఒకటేనని విమర్శించారు.




## ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

ప్రజా గొంతుక డెస్క్ పార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఎదుట హాజరయ్యారు. అంతకుముందు గచ్చిబౌలిలోని నివాసం నుంచి ఆయన బయలుదేరారు. నేరుగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బషీర్‌బాగ్ ఈడీ కార్యాలయం వద్ద ముగ్గురు ఏసీపీలు, 8మంది ఇన్‌స్పెక్టర్లు విధుల్లో ఉన్నారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. మరోవైపు ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకున్నది. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ మీడియాతో మాట్లాడుతుండగా.. పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు ఆయనకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. వాస్తవానికి ఈ నెల 7న ఆయన హాజరుకావాల్సి ఉన్నా తాను రాలేనని కేటీఆర్ చెప్పడంతో 16న విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఫార్ములా–ఈ రేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. దర్యాప్తులో భాగంగా ఇప్పటికే ఈ కేసులో మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి అర్విందకుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డిలను ఈడీ విచారించింది.






## కేటీఆర్‌కురాజాసింగ్ సెటైర్

ప్రజా గొంతుక డెస్క్ చలి తీవ్రత కంటే కర్మ తీవ్రత ఎక్కువ అన్నారు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. కేటీఆర్ ను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే రాజాసింగ్ సెటైరికల్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు...ఇప్పుడు మీకు కూడా అదే గతి పట్టబోతోంది అన్నారు.



# పరీక్షా పే చర్చ'లో గుర్రంపోడు విద్యార్థిని

ప్రధాని మోదీతో ముచ్చటించిన అంజలి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ: జనవరి:16



విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో నల్లగొండ జిల్లాకు చెందిన విద్యార్థిని పాల్గొన్నారు. గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె. అంజలి.. ఢిల్లీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మోదీని కలిసి మాట్లాడారు. ఎన్‌సీఈఆర్‌టీ అంజలిని ఢిల్లీకి పంపింది. మండలంలోని ఆమలూరుకు చెందిన కటికర్ల శంకర్, పార్వతమ్మ కుమార్తె అంజలి ఆరో తరగతి నుంచి మోడల్ స్కూల్‌లో చదువుతోంది. అంజలి ఈ కార్యక్రమంలో పాల్గొనడంపై పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, గైడ్ టీచర్ సీత అభినందనలు తెలిపారు.

# బిజెపి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కౌన్సిల్ సభ్యులుగా బాబా పాహిం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ గా బాబా పాహిం ని బిజెపి రాష్ట్ర కమిటీ ప్రకటించడం జరిగినది. ఈ సందర్భంగా బాబా పాహిం మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. అదేవిధంగా నా కార్యవర్గన్ని బలపరిచి పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్తానని నాకు పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల స్థాయి సీనియర్ నాయకులకు సహకారాలు అందించిన నా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను.

# సీఐ రాజు వర్మ ని శాలువాతో సత్కారించిన ఆదివాసీ ల బృందం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పోలీస్ స్టేషన్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ బృందం చర్ల సిఐ రాజువర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొంతసేపు ఆదివాసిల సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన డైరీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ జీఎస్ పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్. పూనెం వర ప్రసాద్. బీరబోయిన శేఖర్. బీరబోయిన శంకర్. మడకం రామ్. సీనియర్ ఆదివాసి నాయకులు తోలే మల్లయ్య. పదం బాబు. ఈర్ప అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండల పరిధిలో పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను మైలార్ దేవ్ పల్లిలోని ఆయన నివాసంలో,మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ఆశీస్సులు కోరారు. నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ పెద్దగోల్కొండ గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ప్రతిస్పందనలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, గ్రామ అభివృద్ధి కోసం తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీకి ఆనందం వ్యక్తం చేసిన శ్రీకాంత్ గౌడ్, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనేగౌని శ్రీధర్ గౌడ్, డి. బిక్షపతి, శ్రీనివాస్, అరుణ్ గౌడ్, నజీర్ ఖాన్, రాజేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగంధన గ్రామంలో ఉర్సు ఉత్సవాలు

ఆర్థిక సాయం చేసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో(రాజమోని రవీందర్ గౌడ్)



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగంధన గ్రామంలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు గ్రామ సంప్రదాయాలకు ప్రతిబింబంగా, ప్రతిసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి 10,000 ఆర్థిక సాయం మౌలానా కు అందజేశారు, ఇది గ్రామ ప్రజల హర్షాన్ని పొందింది. గ్రామస్థులు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ఆర్థిక సహాయంతో పండుగను మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో నాట్యాలు, సంగీత ప్రదర్శనలు, పూజా కార్యక్రమాలు, పండుగ సంబరాలు ముఖ్యాంశాలుగా నిలుస్తాయి. ఈ వేడుకలు గ్రామంలో ఐక్యతను ప్రోత్సహిస్తూ, ఆనందాన్ని నింపుతున్నాయి. గ్రామస్తుల సంక్షేమం, గ్రామీణ సంప్రదాయాల పరిరక్షణ పట్ల తన నిబద్ధతను చాటుతూ, నవీన్ కుమార్ రెడ్డి,అందించిన ఆర్థిక సాయం గ్రామ ప్రజల ప్రగాఢ మన్ననలను పొందింది. ప్రజల అభ్యున్నతి, సంప్రదాయ ఉత్సవాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఉర్సు ఉత్సవాలు సంక్రాంతి వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. గ్రామ ప్రజల కలయిక, ఆనందభరిత వాతావరణం, సంప్రదాయ పూజలు, మరియు ఆధ్యాత్మికత ఉత్సవాలను మరింత ప్రాధాన్యవంతంగా మారుస్తాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ ఉత్సాహం, ఈ పండుగకు ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తాయి. ఉర్సు ఉత్సవాలు గ్రామస్థుల మధ్య ఐక్యతను, ఆనందాన్ని, ఆధ్యాత్మికతను నింపుతూ, గ్రామీణ సంప్రదాయాల పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, నాగిళ్ల వెంకట్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలిపట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి ఎమ్మార్వో రాజేష్ కి కలిసి వినతి పత్రాన్ని అందించిన కోరిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ భూమి సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటితో పాటు మిల్లును ఏర్పాటు చేసుకుని చుట్టు పరారి గోడను నిర్మాణం చేసుకోవడం జరిగిందని అక్రమానికి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రభుత్వం సాధీనం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా అక్రమంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, ఖానాపూర్ రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములుగా గుర్తించి అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు

# ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ 12 వేలు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



బి ఆర్ ఎస్ నర్సంపేట రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట లోని రూరల్ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టి అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ రకమైన ఆంక్షలు పెట్టి పేదలకు 12 వేలు తగ్గించే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు. ఉపాధి లేని వారే కార్డు ను కలిగి ఉన్నారని అట్టి కార్డు ఉన్న వారికి భూమి ఉన్నదని అదేవిధంగా పనీ చేయలేదని 12 వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొన్నీ ఆనారోగ్య కారణాల వల్ల పనికి పోకుంటే వారు అనర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. 5 గుంటలు,10 గుంటలు,20 గుంటలు భూమి ఉన్నవారు ఎలా అనర్హులు అవుతారని ప్రశ్నించారు. ఎలాంటి అంక్షలు లేకుండా ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోటురి రవి,కోడారి రవి,భూక్యా వీరన్న,కడారి కుమారస్వామి,జర్పుల వీరన్న,కందుల రాజీ రెడ్డి,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,చుండు ప్రశాంత్,తుత్తూరు రమేష్ తదితరులు ఉన్నారు.

# కందికొండ స్వప్న పార్థివ దేహానికి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట పట్టణానికి చెందిన కందికొండ శ్రీనివాస్ సతీమణి కందికొండ స్వప్న అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలిసి స్వప్న పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి, నివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట సన్నిహితులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు వెళ్లి నివాళులు అర్పించారు,



# యాంగ్ ఇండియా కే బోల్ సీజన్ 5 కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



అఖిళ భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్ 5 కి సంబందించిన కరపత్రాన్ని నల్లగొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అద్వర్యం లోఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ప్రస్తుత నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మాల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వల్కి దిలీప్, తిరుగుడు రవి యాదవ్,జహంగీర్,జాల మణికంఠ స్వామి,మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్,నకిరేకల్ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి,దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,నాగార్జున సాగర్ అధ్యక్షుడు మర్రెడ్డి బాను చందర్ రెడ్డి మరియు నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా నాగరాజు ,జిల్లా లోని ఆరు నియోజకవర్గాలకు సంబందించిన వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక జనవరి 16 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు.మంగపేట పిహెచ్ సి లో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్.సాయి కళ్యాణ్,కృష్ణ దీపక్ రెడ్డి మరియు ఆస్పత్రి సిబ్బంది ని హాస్పిటల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ లో ఉన్న డైలి రికార్డులను పరిశీలించారు.హాస్పిటల్ లో ఉన్న పేషెంట్స్ కు మందులు ఇచ్చే విభాగము వద్దకు వెళ్లి హాస్పిటల్ కు వచ్చిన రోగులతో మందులు సరఫరా చేసే మెడికల్ సిబ్బంది తో వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ కు వచ్చిన రోగులతో కొన్ని ఆరోగ్య సలహాలు సూచనలు ఇచ్చారు.ఆనంతరం రక్తపరీక్షలు నిర్వహించే గదిని మరియు జనరల్ వార్డ్,మెడికల్ స్టోర్ రూమ్,డెలివరీ చేయు గదులను పరిశీలించి హాస్పిటల్ సిబ్బంది తో కొన్ని సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83 వ జయంతినిఘనంగా నిర్వహించారు.డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా ఎంపీగా రాజ్యసభ సభ్యుడిగా విపక్ష నేతగా కేంద్ర సమాచార శాఖ మంత్రిగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా అన్ని పదవులకు సూదిని జైపాల్ రెడ్డి వన్నె తీసుకు వచ్చారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని అన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి అన్ని వర్గాలకు అన్ని రంగాలకు న్యాయం చేశారని ముస్లిం మైనార్టీలకు అనేక రకాల సహాయ సహకారాలు అందించారని ఆయన ఆశయాల ఆకాంక్షల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చేసిన సేవలను కొనియాడారుపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ తెలంగాణ మంత్రిమండలి తీర్మానించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ బిక్కన్ సాహెబ్, మహమ్మద్ శంషుద్దీన్ సయ్యద్ అజ్మతుల్లా షేక్ జానీ మియా షేక్ ఖాదర్ ఎండి జలీల్ ఎండి రహీం షేక్ హుస్సేన్ షేక్ పాష షేక్ మీరా షేక్ నాగుల్ ముస్తఫా జానీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహం ఐక్యతను పెంపొందించాలి

పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ పి వై ఎల్,పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు
ప్రజా గొంతుక జనవరి 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలం మొగరలగుప్ప గ్రామం లో పి వై ఎల్ పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో యువతీ యువకులను ఉత్సాహ పరిచేందుకు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలును నిర్వహించడం జరిగింది.ముగ్గులు,శంషా నిమ్మకాయ,కుర్చీల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడలు యువతి యువకుల్లో ఐక్యత,స్నేహం,సుహృద్భావ వాతావరణం,మానసిక ఉల్లాసం,ఆత్మీయత పెరుగుతాయని అన్నారు.నేడు సమాజంలో విష సంస్కృతి,అవిద్య, అజ్ఞానం,మూఢనమ్మకాలు, పేదరికం,మోసాలు,స్త్రీలపై అత్యాచారాలు,ప్రభుత్వాలు మద్యపాన వ్యాపారాలు చేయడం,త్రాగిన ప్రజలు ప్రక్కదారులు పట్టడం వలన,శ్రమ సంస్కృతి మరుగున పడిపోతుందని,పెట్టుబడిదారీ వర్గాలు లాభ పడుతున్నాయని అన్నారు.ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ గ్రామ కమిటీ నాయకులు కొండ్రం వెంకటేష్, మడకం నవీన్, కోర్సా శ్రీ కృష్ణ,వెంకటేష్,జయరాజు,రవ్వ రాంబాబు,రవి,నరసింహారావు,చిన్నబాబు,సాగర్,రమేష్,బాబు మరియు పి ఓ డబ్ల్యు గ్రామ నాయకురాలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలు పీల్చేస్తున్న లద్దే పురుగులు

ప్రజా గొంతుక
నెక్కొండ ప్రతినిధి






వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మొక్కజొన్న చేనుకు లద్ద పురుగు సొకడంతో రైతన్నలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు పనికర గ్రామానికి చెందిన , కాశ బోయిన మల్లయ్య, అనే రైతు తనకు చెందిన వ్యవసాయ భూమిలో రెండెకరాల పత్తి చేను వేశాడుచేను ఎపుగా వచ్చే సమయంలో అతివృష్ట కారణంగా వాతావరణము సరిగ్గా లేకపోవడం పత్తి పంట దిగుబడి సరిగా రాకపోవడంతో పత్తి చేను మొత్తం తీసివేసి అందులో మొక్కజొన్న వేశాడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ ట్టుగా మొక్కజొన్న చేను మొలకెత్తి ఏపుగా పెరిగే తరుణంలో లద్ద పురుగు సోకడంతో చేను మొత్తం ధ్వంసమై పోతుంటే రైతు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు రెండు ఎకరాల మొక్కజొన్న వేయడానికి 5 సంచులు కొనుగోలు చేశాడు ఒక్కో సంచి 2000 రూపాయలు దుక్కిమందుకు 3000 రూపాయలు మొదటి సారి మొక్కజొన్న పై మందు పిచికారి చేసిన తర్వాత కొంత పని చేసింది కానీ దురదృష్టవశాత్తు వర్షం పడడంతో మళ్లీ లద్ద పురుగు తీవ్రత ఎక్కువై రైతు మళ్లీ ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడు తన పక్క రైతు పిచికారి చేసే మందులో నిర్మాపౌడర్ మిక్స్ చేసి కొడితే పురుగు తీవ్రత తగ్గుతున్నదని తెలపడంతో 1500 రూపాయలు లీటరు నార మందు కొనుగోలు చేసి అందులో 50 రూపాయలు పెట్టి నిర్మాణ పౌడర్ కొనుగోలు చేసి కలిపి కొట్టడుఅయినా ఫలితం లేదని వ్యవసాయ అధికారులు స్పందించి ఎలాంటి మందు పిచికారి చేయాలి పరిశీలించాలని రైతు కోరుతున్నాడు

# తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





తెలంగాణ ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే.. మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్, ఆరోగ్యశ్రీ సాయం రూ.10లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసింది.. రైతులకు రుణమాఫీ సైతం చేసింది.. అయితే.. మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.. మరికొన్ని రోజుల్లో మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది.. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి ఫీల్డ్ సర్వే తర్వాత.. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు.

# చలో.మానుకోట జనవరి 19 నతెలంగాణ ఉద్యమ కారుల.ఆత్మ గౌరవయాత్ర

మానుకోట రాళ్ళను ముద్దాడి వద్దాం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గంబీ జనవరి :16






తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ఈరోజు నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితీ జానకి రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 19న మానుకోట రాళ్లను ముద్దాడాలని పిలుపునిచ్చారు ఉద్యమకారుల రాష్ట్రఅధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మానుకోటలో ఉద్యమకారుల సదస్సును ఏర్పాటు చేయనైనది ఉద్యమంలో పాల్గొన్న మానుకోట ఉద్యమకారులను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది కావున తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ఉద్యమకారులు పాల్గొని మానుకోట ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని జానకి రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ హీరేకా రమేష్ జి సభా వత్తుచంద్రమౌళి నాయక్ కందగట్ల వీరయ్య దేశనాయకు కొండలు, వెంకోజీ మధు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి. ఎమ్మెల్యే విజయరమణ రావు

## రూ.10 లక్షలు మంజూరు చేస్తా.. నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గ ఛైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు సౌందర్య, ఇట్యాల సతీష్, తాల్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, ముదుసు శ్రీనివాస్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి లక్ష్మీ నరసింహ చార్యులను దేవాదాయ ఇన్స్పెక్టర్ సుజాత, కార్యనిర్వాహక అధికారి ముద్దసాని శంకర్

గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావు పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ. లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. ఆలయ ఆవరణలో పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు. అందుగులపల్లి నుండి దేవునిపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు అర్ధాంతరంగా ఆగిన విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆలయ అభివృద్ధిలో తాను ముందుంటానని తెలిపారు. ఎమ్మెల్యే ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఈఓ శంకర్ ను ఎమ్మెల్యే అభినందించారు..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, బొక్కల సంతోష్, కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి శంకర్, బొంకూరి అవినాష్, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గుర్రాల రాజు, చీకటి లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# యస్ సి వర్గీకరణ తెలంగాణలో వెంటనే అమలు చేయాలి

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా : జనవరి :16**



ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన చేయండినల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు.మండల కేంద్రనికి చేరుకున్న కళానేతల ప్రచార యాత్ర.నిడమనూరు నల్గొండ జిల్లా ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల దండోరా సాంస్కృతికమహా ప్రదర్శన ను విజయవంతం చేయడానికై.ఈనెల 7వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొదలైన దండోరా సాంస్కృతిక కళానేతల ప్రచార యాత్ర కోదాడ హుజూర్ నగర్ మిర్యాలగూడ, నియోజకవర్గాలలోని వివిధ మండలాలు గ్రామాల నుండి ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండల చేరుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శిబొజ్జ చిన్న మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలానేతల ప్రచార యాత్ర బృందానికి నిడమనూరు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కమిటీ ఘనంగా డప్పు లతో భారీగా ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా నిడమనూరు లో నిర్వహించిన ప్రచార సభలో ముఖ్యఅతిథిలు యం యస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమైనది కాబట్టి 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదుల మద్దతుతో కొనసాగుతున్న ఉద్యమమని తెలిపారు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు ఒకటో తేదీన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకునే అధికారాన్ని ఇచ్చిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్ప ల వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన సభా కార్యక్రమానికి నిడమనూరు మండల కేంద్రంలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు ఇంటికి ఒక డబ్బు చొప్పున వేల సంఖ్యలో హైదరాబాద్ నగరానికి కదిలి రావాలని తెలిపారు మన గుండె చప్పుడు ప్రపంచానికి వినిపించాలని అందుకు ప్రతి ఒక్కరు మానసికంగా ఉద్యమానికి సంసిద్ధం కావాలని తెలిపారు తమ అద్భుతమైన ప్రసంగం ఆటపాటలతో నిడమనూరు ప్రజలను ఉర్రూతలూగించి ఆలకింపజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షు లు ఇరిగి శ్రీశైలం మాదిగ, బొజ్జ పుల్లయ్య దళిత సంక్షేమ జిల్లా అధ్యక్షులు పోలే రవి మాదిగ, ఏర్పుల వెంకటయ్య చిత్రం శ్రీను ముదిగొండ్ల నాగయ్య,లక్ష డబ్బులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఎర్ర అనుదీప్, మిర్యాలగూడ నాగార్జునసాగర్ నియోజకవర్గాల ఇన్చార్జి వీర ప్రతాప్, కళా నేతలు, కలకొండ శ్రీనివాస్ ఆదిమల్ ఎల్లయ్య వంగూరు శ్రీనివాస్ రేవూరి రాములు అద్దంకి దుర్గాప్రసాద్, పోలేపల్లి ప్రసాద్ పోలేపల్లి ఇసాక్ ఏడుకొండ భాష్పాక సైదులు బాష్పాక నాగయ్య ఎరుగంటి శ్రీను ఎర్రగడ్డ ఎంకన్న ఇరుగంటి రమణయ్య చిత్రం శంకరయ్య విప్ర వెంకటయ్య చిన్న పెద్దలు చిత్రం సంతోష్ చిలుముల నాని తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దిక్కుని కోల్పోయిన దేవేందర్ నగర్ ఫేస్2 కాలనీవాసులు

ప్రజాగొంతుక/బోడుప్పల్ 16 జనవరి 2025.



బోడుప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 2 మాజీ అధ్యక్షులు పలర్ల మైసయ్య ఈరోజు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు . మైసయ్య కాలనీ వాసులతో అన్నగా, తోబుట్టుగా, నాన్నగా, ఒక కుటుంబ సభ్యుడిగా కలివిరిగా అందరితో కలిసి మెలిసి ఉండేవారు .ఏ సమస్య వచ్చినా అందరికీ ఒక వారధిగా ఉంటూ అందరినీ ఒక తాటిపై తీసుకురావడంలో అందరివాడు. ఎప్పుడు కాలనీ అభివృద్ధి కోసం పాత కొత్త అని సంబంధం లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండేవారు. ఎప్పుడు ఏ పండుగ జరిగిన ఏ సమస్య వచ్చినా అందరికీ నేనున్నానంటూ ఒక భరోసాగా నిలబడే వారు అలాంటి వ్యక్తి నీ కోల్పోవడం చాలా బాధాకరమని వాపోతున్నారు. అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం కాలనీవాసులు జీర్ణించు కోలేకపోతున్నారు.



## ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు జిల్లాపరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ ( పీ.ఎం.ఎన్.ఏ.ఎం) ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ భద్రాచలం, కృష్ణ సాగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనదని ఆర్.ఐ.టి.ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందు నిమిత్తం ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులుఅందరూ ముందుగా %ఖఖఖ.ఖజూజూతీవత్‌అఎివంప్టఅజూఅఅసఖు.శీతీస్ట్ర.అఅ% నందు వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపిని ఒక బయోడేటా ఫామ్ ను మరియు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ ప్రధానాచార్యులు పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ భద్రాచలం కృష్ణ సాగర్ నందు హాజరుకావాలని అన్నారు.కావున ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలు మృతి

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 16, జవహర్ నగర్ ప్రతినిధి.



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలు అనుమానస్పద మృతి చెందింది. పోలీసులు వివరాల ప్రకారం... శెట్టి మాన్ బతుకమ్మ వయస్సు 60 సంవత్సరాలు ఈమె ప్రస్తుతం యాప్రాల్ లో కిరాయికి ఉంటూ ఇళ్లలో పనిచేస్తూ ఉంటుంది. అయితే ఈమెకు ఒక సంవత్సరం క్రితం చెన్నమ్మ వయస్సు 65 సంవత్సరాలు పరిచయం అయినది. ఆమెకు ఎవరూ లేకపోవడంతో కొద్ది రోజులు ఇద్దరు కలిసి యాప్రాల్లో కిరాయికి ఉన్నారు అయితే తాగుడుకు బానిసైనా చెన్నమ్మ భిక్షాటన చేసుకుంటూ ఉండేది. అదేవిధంగా తాగుడుకు అలవాటు అయినది దాంతో ఆమెకి ఆరోగ్యం క్షీణించడం వల్ల వల్ల రోజు దగుతూ ఉండడం వల్ల చెన్నమను ఇంట్లో నుండి నుండి వెళ్లిపో అని చెప్పినది. అప్పుడు ఇంట్లో నుండి వెళ్లిపోయిన చెన్నమ్మ తేదీ 10.01. 2025 నాడు బక్కమ్మ పనిచేసుకొని ఇంటికి వెళు తుండగా మార్గమధ్యంలో చెన్నమ్మ భిక్షాటన చేసుకుంటూ కనపడగా బక్కమ్మ చిన్నమ్మను తన ఇంటికి తీసుకెళ్ళింది. అయితే తనకు ఆరోగ్యం క్షీణించినదని దానికి సంబంధించి టాబ్లెట్లు వాడుతున్నారని తెలిపింది. దాంతో బక్కమ్మ చిన్న మను ఇంట్లోనే ఉంచుకున్నది. దాని తర్వాత తేదీ 12.01. 2025 నాడు ఉదయం బక్కమ్మ పనికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి రాగా చెన్నమ్మ స్పృహ లేకుండా పడి ఉన్నది. వెంటనే చుట్టుపక్కల వారిని ని పిలిపించ అదేవిధంగా 108 అంబులెన్స్ వచ్చి చిన్నమ్మను పరీక్షించి చనిపోయిందని తెలిపినారు. కావున బక్కమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. కావున ఇన్ని రోజులు చిన్నమ్మ గురించి ఎవరూ రాకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగ గుర్తించి శవాన్ని జిహెచ్ఎంసి వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు

అద్దాల మందిరం వద్ద నెల రోజుల పాటు జరిగిన పూజలు



ధనుర్మాసం శుభ సందర్భంగా నెల రోజుల పాటు అద్దాల మందిరం వద్ద పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం చివరిరోజు సందర్భంగా గురువారం నాడు సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామమే శాశ్వతం అన్నారు. రామకోటి రామనామాన్ని లిఖించడానికి భక్తులు కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. చివరికి నీడలా మనకు తోడుండేది రామ నామం ఒకటే అన్నారు.



## నల్లచెరువులో గ్రామంలో క్రికెట్ విజేతలకు నగదు బహుకరణ

కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్.
కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి

మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ గా విజయం సాధించిన జట్లకు గ్రామనాయకులు సమకూర్చిన కప్పును గెలుపొందిన విజేతలకు అందజేసినట్లు క్రీడాకారులు తెలిపారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ మాట్లాడుతు గ్రామాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మొదటి జట్టు కెప్టెన్ చిత్తరంజన్ టీముకు 2559,కట్ట అనిల్ టీముకు 2559 రూపాయల నగదు బహుమతులను ప్రధానోత్సవం చేసినట్లు కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,హరీష్ రెడ్డి,కట్ట ఈశ్వర్,క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నట్టు వారు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షునికి ఘనంగా సన్మానం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):


వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల నూతన కమిటి అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ కు మండల, గ్రామ దళిత సంఘాల ముఖ్య నాయకులు శాలువాతో ఘన సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ రావు,మండల కోశాధికారి శివ్వని చుక్కయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి నాగని వెంకట్ రాములు,సలహాదారులు నాగని ఎల్లయ్య,సలహదారులు బైండ్ల రాంచేందర్,సలహాదారులు కామన్ పల్లి వెంకటయ్య,మాజీ గ్రామ అధ్యక్షులు జెట్టిగల వెంకటయ్య, సలహాదారులు నాగని బిచ్చయ్య, దొమ్మ బాబాయ్య,దళిత సంఘం గ్రామ అధ్యక్షులు కర్రె నర్సింలు, సభ్యులు నాగని పాపయ్య కొమ్ము ఆంజనేయులు,సంగం సభ్యులు టీచర్ డప్పు శ్రీనివాస్,పోతగల వెంకటయ్య,నాగని శ్రీనివాస్, సాలేటి అరుణ్,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకుల యాదయ్య, బైండ్ల బాబు,అధికార ప్రతినిధి నాగని మహేష్,ప్రధాన కార్యదర్శి కొడుదుటి భాను,కొమ్ము మురళి, కొమ్ము ప్రవీణ్,సాలెటి నరేష్,ఎండీ ఆజం,శివ్వని బాబు,శివ్వని కృష్ణ, నాగని మురళి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రామ నామాలు లిఖించిన రామభక్తుడు వేణు మృతి బాధాకరం

–సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన గౌరిశెట్టి వేణు మరణం తీరనిలోటు అని గురువారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితమే లక్షల సంఖ్యలో రామనామాలను భక్తితో లిఖించి రామకోటి సంస్థకు అందించిన మహాభక్తుడని కొనియాడారు. ఇలాంటి భక్తున్ని కోల్పోవడం భక్త సమాజానికి తీరనిలోటు అన్నారు.





# ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు

ఘనంగా బండి గోపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా




శంషాబాద్ మున్సిపాలిటీలో 14వ వార్డు కౌన్సిలర్ మరియు వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన బండి గోపాల్ యాదవ్‌ను ఆశీర్వదిస్తూ, మరింత ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.వేడుకలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తానార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డికౌన్సిలర్లు, మాజీ వార్డ్ మెంబర్లు,మాజీ ఊట్పల్లి ఉప సర్పచ్ గడ్డమీద కృష్ణ కుమార్,కోలన్ మహేందర్ రెడ్డి, అయిల్ కుమార్, మేకల వెంకటేష్ తదితరులు.ఈ కార్యక్రమంలో బండి గోపాల్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పండిబోపాలకు తినిపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బండి గోపాల్ యాదవ్‌ను ఆశీర్వదిస్తూ, శంషాబాద్ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు.పట్టణ ప్రజల అవసరాలకు స్పందిస్తూ ఆపదలో ఆదుకునే నాయకుడిగా బండి గోపాల్ యాదవ్ స్థానికుల మనసులు గెలుచుకున్నారు. వేడుకలలో పాల్గొన్న ప్రజలు, నాయకులు, కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై బండి గోపాల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.బండి గోపాల్ యాదవ్‌ను యువకులు మరియు ప్రజలు "యంగ్ అండ్ డైనమిక్ లీడర్" అని పేర్కొంటూ, ఆయన నాయకత్వంలో శంషాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# ఇష్టంతో ఆడండి, కష్టపడండి విజయం మీదే

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ,విజేతలకు బహుమతులు అందజేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తొమ్మిది రేకుల క్రికెట్ ప్రీమియర్ లీగ్-2 ఫైనల్ మ్యాచ్ ఘనంగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , విజేతలకు బహుమతులు అందజేసి, అందరి శ్రద్ధను ఆకర్షించారు. ఏమిగోస్ టీమ్ విజేతగా నిలవగా, లగన్ టీమ్ రన్నర్‌గా నిలిచింది.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం మెరుగుపరచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని వివరించారు. క్రికెట్ వంటి క్రీడలు యువతను ప్రోత్సహించి, గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగటానికి మార్గం సుగమం చేస్తాయని అభిప్రాయపడ్డారు. యువత క్రీడల ద్వారా తమ ప్రతిభను నిరూపించుకోవడమే కాకుండా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే మార్గంలో సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.మాజీ జడ్పీటీసీనర్సింగ్ రావు,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ సావిత్రి బాల్ రాజు గౌడ్,ఎంపిటీసీ యాదయ్య, కాకునూరు ఎంపిటీసీ కోటేశ్వర్ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,ఉపసర్పంచ్ రాంరెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు: శేఖర్ పంతులు, నాగిళ్ల వెంకట్,యూత్ ప్రెసిడెంట్,పురుషోత్తం గౌడ్,బిఆర్ఎస్ నాయకులు..ప్రేమ్ గౌడ్, కిశోర్, మల్లేష్, బాలయ్య, రాములు, ఆంజనేయులు, యాదగిరి, రాజు, నరేందర్ రెడ్డి, శివకుమార్,ఈ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తి పెంచడమే కాకుండా, వారి ప్రతిభను వెలుగులోకి తెచ్చింది. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరింతమంది యువతను ప్రోత్సహించేలా చేస్తాయని అభిప్రాయపడ్డారు."ఇష్టంతో ఆడండి, కష్టపడండి, విజయం మీదే" అనే స్ఫూర్తితో, ఈ క్రీడా వేడుక విజయవంతంగా ముగిసింది.

# కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక / మాడుగుల




మాజీ కేంద్ర మంత్రివర్యులు, పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు మాడుగుల స్వగ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ సభ్యులు, ప్రజలు పాల్గొని, జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాడుగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి,గౌరవరం ప్రభాకర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్, ప్రస్తుత మాడుగుల సర్పంచ్ కొండల్ రెడ్డి,నల్లవారి పల్లి గ్రామా సభ్యులుమాడుగుల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇటికాల విజయ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్ కుమార్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ కె .పెద్దయ్య,కాంగ్రెస్ యువ నాయకుడు తెలుగమల్ల మల్లేష్,సీనియర్ నాయకులు గజ్జ కృష్ణయ్య,ఈ సందర్భంగా నాయకులు, సభ్యులు జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ప్రజాసేవ, పార్లమెంటరీ వ్యవస్థలో చేసిన సుదీర్ఘ సేవలను స్మరించుకున్నారు. జైపాల్ రెడ్డి పాలనలో దేశాభివృద్ధికి, ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి జీవితం, రాజకీయం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఇటికాల విజయ రెడ్డి, మహిళల అభ్యున్నతికి జైపాల్ రెడ్డి, చేసిన కృషిని వివరించారు. సంపత్ కుమార్ గారు ఆయన నాయకత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు జైపాల్ రెడ్డి వ్యక్తిత్వం, నడత, ప్రజల కోసం ఆయన చేసిన కృషి గర్వకారణమని అభిప్రాయపడ్డారు.ఈ జయంతి వేడుకలు జైపాల్ రెడ్డి, సేవలను స్మరించడమే కాకుండా, గ్రామీణ అభివృద్ధికి, సమాజ సేవకు కొత్త ఆలోచనలకు ప్రేరణనిచ్చాయి.

# ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డా. శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్, ముత్తారం మండలాలలో విస్తృతంగా పర్యటించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితాను శనివారం (ఎల్లుండి) నుంచి గ్రామపంచాయతీలలో/అన్ని మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం మండలాలలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో, ముత్తారం మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా సర్వేలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో రేపటి వరకు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లుండి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని, కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం శ్రీరాంపూర్ లోని యు. పి. హెచ్. సి. ఆకస్మికంగా తనిఖీ చేసి డెలివరీలు పెంచాలని, ఎన్సిడి, ఆభ కార్డులు ఈనెల 31 లోపు పూర్తి చేయాలని, వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు అనంతరం రామగిరి మండలంలోని బేగంపేటలోని పి. హెచ్. సి. కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల ఇంచార్జీ డి.సి.ఓ.శ్రీ మాల, శ్రీరాంపూర్ తహసీల్దార్ వకీల్, ముత్తారం తాహసిల్దార్ సుమన్, శ్రీరాంపూర్ ఎంపీడీవో చారీ, వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింత పై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జనవరి 18 శనివారం లోపు పెద్దపల్లి ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం, తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 18 శనివారం లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట కరీంనగర్ రీజనల్ మేనేజర్ రాజు, ఆర్టీసీ ఈ ఈ పోచయ్య లింగం, డిపో మేనేజర్ గోదావరిఖని నాగభూషణం, ఈ ఈ హౌసింగ్ రాజేశ్వర్ , తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలు చెప్పను.. అభివృద్ధి చేసి చూపిస్తా!

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జహంగీర్ పీర్ దర్గాలో ఘనంగా గంధోత్సవం
రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని ప్రత్యేక హాజరు ఎమ్మెల్యే, చైర్మన్ తదితర భక్తుల చేత గంధంతో బాబాకు అభిషేకం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





దర్గా అభివృద్ధి ప్రణాళికలు.బైపాస్ రోడ్డు నిర్మాణం,ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణం,జహంగీర్ పీర్ ఐటీఐని పాలమూరు నుంచి షాద్ నగర్‌కు తరలింపు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తన చిన్నప్పుడు జహంగీర్ పీర్ దర్గాలో న్యాజ్ చేసేవాడినని, బాబా కృపతోనే ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా దర్గా అభివృద్ధిపై నిర్లక్ష్యం జరిగిందని, కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మార్పు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.దర్గా అభివృద్ధి పనులు చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని, వచ్చే ఉర్సుకు దర్గా రూపురేఖలు పూర్తిగా మారుతాయని చెప్పారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని,జహంగీర్ పీర్ ఐటీఐ స్థానిక ప్రజల అవసరాల మేరకు షాద్ నగర్‌కు తరలిస్తామని తెలిపారు.ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో అన్ని సౌకర్యాలు,కల్పించబడతాయని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్‌మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డియువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మదురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ రెడ్డివక్ఫ్ బోర్డ్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు"బాబా దీవెనలతో దర్గాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. భక్తులకెలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి సౌకర్యాలు కల్పిస్తాం," అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.

# సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఘరా......

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు (గురువారం) జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.





# గ్రామ/వార్డు సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఏ పథకానికి ఎవరికి ఒక రూపాయి ఇవ్వవద్దు..
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

గణతంత్ర దినోత్సవం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త కార్యక్రమాల అమలులో దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని , దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ/వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అర్హుల ఎంపికకు దళారులకు ఎటువంటి పాత్ర ఉండదని, ప్రభుత్వ పథకం ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమంటూ ఎవరైనా వస్తే నమ్మి ప్రజలు మోసపోవద్దని, అటువంటి దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేసి గ్రామ/వార్డు సభలో ఆ జాబితాను చదివి వినిపించి, ప్రజలందరి ఆమోదంతో సదరు జాబితాను ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దళారులను నమ్మే మోసపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలపై అవగాహన కలిపించాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.16/01/25.**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. తొలుత మెగా రక్త దాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భడతలపై సమాజంలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు త్రోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడడం చేయకూడదని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు రదుపరాడని తెలిపారు. ఆపద్రతాభవంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి, కొన్ని సమయాల్లో ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు. లింగం పేట్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దలనీ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా దాతలు 200 హెల్మెట్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, వాటిని తప్పని సరిగా ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. పోలీసు వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, రాష్ గా వెళ్ళడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సగటున దేశంలో 1.70 లక్షల మంది, రాష్ట్రంలో 6000మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, అడ్వకేట్ మొయిన్ అహ్మద్ ఖాద్రి, డిఎస్పీ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించిన క్రిష? కిషోర్... ఘనంగా సత్కరించిన యం సి పి ఐ (యు )పార్టీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 16 (ప్రజాగొంతుక):

ఈ నెల 10,11,12 తేదీలలో పుదుచ్చేరి, పాండిచ్చేరిలో జరిగిన జాతీయ సౌత్ జోన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో అండర్ -14 తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని బ్రాంజ్ సాధించిన మియాపూర్ చెందిన క్రిష? కిషోర్,పొన్నకంటి దస్తగిరి, కవిత దంపతుల కుమారుడు యం సిపిఐ (యు )పార్టీ ఆధ్వర్యంలో తాండ్ర రామచంద్ర భవన్ యం ఎ నగర్ లో ప్రజా సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానం చేశారు., ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొని కాంస్య పతకం సాధించిన క్రిష? కిషోర్ లాంటి అట్టడుగు వర్గాల ఆణిముత్యాలను ప్రభుత్వం ఆర్థిక పరమైన వెసులుబాటును కల్పించాలని ప్రభుత్వం అట్టడుగు వర్గాల పిల్లలను ద ృష్టిలో పెట్టుకొని మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు .. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి,యం సీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్,ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప,, ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య, ఆకుల రమేష్ శివాని,ఎ ఐ ఎఫ్ డి వై నాయకులు ,యం డి సుల్తానా బేగం,విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్, అరుణ్,రాజేంద్ర,వంశి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం : పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 16 (ప్రజాగొంతుక):**

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యములో ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని , ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని, నేటి నుండి 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయన్నారు. ఈ సదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సూచించారు.పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుంది. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారని,ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారూ,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని, ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు అని గాంధీ తెలిపారు.అర్హులైన ,నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందుతాయి అని ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది అని , గ్రామ, మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జాబితాలను సిద్ధం చేస్తారు అని చైర్మన్ గాంధీ తెలిపారు.కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించేందుకు విధివిధానాలను ఖరారు చేసింది.,



# ఓదెల మండలంలో పంట సాగు కి యోగ్యం కానీ భూముల తనిఖీలు.. నిర్వహించిన అధికారులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న నాలుగు పథకాల లో భాగంగా రైతు భరోసా పథకం లో భాగంగా కోలనూర్, ఓదెల కనగర్తి,గుంపుల,పోత్కపల్లి గ్రామాల్లో పంట సాగు కి యోగ్యం కానీ భూముల వెరిఫికేషన్ / తనిఖీలు నిర్వహించారు. ఈ సందఠరేగా అధికారులు మాట్లాడుతూ , సాగు కు యోగ్యం కానీ రాళ్ళు రప్పలు రోడ్స్ గుట్టలు నాలలు వంటి సాగు యోగ్యం కానీ భూముల గుర్తింపు చేస్తున్నామన్నారు. ఈ సందఠరేగా ఈ నెల 20 వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో సాగు కి యోగ్యం కానీ భూముల గుర్తింపు, చేయటం 21 వ తేది నుండి 24 వ తేది వరకు గ్రామ సభల్లో సమావేశం నిర్వహించి గ్రామ సభ ఆమోదం తరువాత ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని అన్నారు. మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో పోత్కపల్లి లో హాజరై అధికారులకు సర్వే నీ ఉద్దేశించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ,తహసీల్దార్ యాకన్న మండల వ్యవసాయ అధికారి భాస్కర్ , తనిఖీల బృందం వ్యవసాయ విస్తీర? అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అర్హులందరికీ రేషన్ కార్డులు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ,రాష్ట్ర నాయకుడు జువ్వాడి క ృషా?రావుల ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందఠరేగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఉన్నారు.

# దేవాలయాల హుండీ దొంగతనాల కేసు ఛేదించిన షాద్ నగర్ పోలీసులు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఘటనకు సంబంధించిన వివరాలు,క్రైమ్ నెంబర్: 39/2025సెక్షన్లు: 331(4), 305 %తీ/ష% 62, భారతీయ న్యాయశాస్త్రం ప్రకారంపోలీస్ స్టేషన్: షాద్ నగర్, సైబరాబాద్,నిందితుడుకొని రెడ్డి వంశీ,వయస్సు: 23 సంవత్సరాలు,వ ృత్తి: డ్రైవర్ నివాసం.రంగాపూర్ గ్రామం, నందిగామ మండలం, రంగారెడ్డి జిల్లా,24 కేసులు నమోదు, పీడీ యాక్ట్ లో జైలు జీవితం మొదట తాళం వేసిన ఇళ్లను లేదా దేవాలయాలను రేక్కీ చేసి, రాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి చోరీ చేయడం.గతంలో వివిధ నేరాలకు పాల్పడి, 24 కేసులు నమోదైనవి.వీటి నుండి స్వాధీనమైన వస్తువులు,బైక్: షైన్ నెంబర్ %టూ-07-ఎఖీ%-7708,కేసు విచారణ..కోట మైసమ్మ గుడి పూజారి విటల్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా,సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తింపు.పూర్వం చేసిన నేరాలు ఒప్పుకున్నాడు.నేర చరిత్ర..దేవాలయ దొంగతనాలు, బైక్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హౌస్ బ్రేకింగ్, దోపిడీ లాంటి నేరాలకు పాల్పడిన రికార్డు.కేసులు నమోదు: నందిగామ, కొత్తూర్, కడ్తాల్, తలకొండపల్లి, శంషాబాద్, మహేశ్వరం, షాబాద్, కల్వకుర్తి, వెల్దండ, మూసాపేట, జడ్చెర్ల పోలీస్ స్టేషన్లలో.కేసు ఛేదించిన టీమ్,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్,డీసీపీ నర్సింహా, రాజేశ్ శంషాబాద్ జోన్,ఏసీపీ ఎన్. సిహెచ్. రంగస్వామి,షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు,సీసీఎస్ ఇన్స్పెక్టర్ పవన్సబ్-ఇన్స్పెక్టర్లు అవినాష్, శరత్ కుమార్,క్రైమ్ టీమ్: కానిస్టేబుళు మోహన్, కరా?కర్, జాకీర్, రాజు, రఫీ.అధికారుల అభినందనలు,కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసులకు రివార్డులు అందజేయనున్నట్లు అధికారుల ప్రకటన.పోలీసుల సందేశందేవాలయాలు మరియు ఇతర ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని, అనుమానాస్పద వ్యక్తులపై ద ృష్టి ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి.




# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను విజయవతం చేయండి

– టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల నియోజకవర్గంలో శనివారం రోజున నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు 29,వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందఠరేగా గురువారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఎన్టీఆర్ 29,వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు యువత నాయకులు ,తెలుగు మహిళల నాయకురాలు, అందరూ కలిసి కట్టుగా పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోరుట్ల, మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో, వేముల కుర్తి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, ప్రభుత్వ ఆసుపత్రులలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఆఫీస్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ మండల నాయకులు ఎక్కడ వీలుంటే అక్కడ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

# వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశాలు

ప్రజా గొంతుక మేడ్చల్ మల్కాజిగిరి



జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది కచ్చితంగా గుర్తించి, వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయించాలని కీసర తహసీల్దారును మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు.గురువారం కీసర ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నంబర్ల వారిగా వ్యవసాయ, వ్యవసాయేతర భూమలను గుర్తించే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారుఈ సందఠరేగా కలెక్టరు మాట్లాడుతూ జిపిఆర్ మ్యాప్ ద్వారా పరిశీలిస్తూ క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయ యోగ్యమైనదా, వ్యవసాయ యోగ్యం కానిదా అని కచ్చితంగా గుర్తించాలని తెలిపారు. గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ?ంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన జరగవలసిందేనని కలెక్టరు స్పష్టం చేసారు. అవసరమైన చోట సర్వేయర్లద్వారా సమాచారం సేకరించి లే అవుట్లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకు సంబంధంచన వివరాలను జాగ్రత్తగా సేకంచాలని కలెక్టరు సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టరు మ్యాప్ ద్వారా చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల ద్వారా కలెక్టరు పరిశీలించి అవసరమైన సలహాలను, సూచనలను వివరించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర తహసీల్దారు అశోక్ కుమార్, ఆర్ ఐలు, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ ప్రారంభం

ప్రజా గొంతుక మేడ్చల్ మల్కాజిగిరి

మల్కాజ్గిరి లోక్సభ నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి నేడు సామాజిక ఆరోగ్య కేంద్రం (%జఎజ%) మేడ్చల్ నందు ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. రఘునాథ్ స్వామి , డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. శోభ రాణి , హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. గురు భార్గవ్ స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు.



# యాహత్ షావలి దర్గాలో గంధం మహోత్సవం

## గంధం అందుకునేందుకు ఎగబడ్డ భక్తులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం: జనగామ జిల్లా బచ్చన్న పేట మండలంలోని బండనాగరం దర్గా పంచాయతీ పరిధిలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధోత్సవం ను గురువారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. బాబా ఇంటి నుంచి తీసుకొచ్చిన గంధాన్ని గ్రామంలోని దర్గా వద్ద ఉంచారు. అంతకంటే ముందు అత్యంత పవిత్రంగా మేళతాళాలతో బాబా ఇంటి నుండి దర్గా వరకు తీసుకొచ్చారు. దర్గా బాబా ఇంటి నుంచి తీసుకొచ్చిన గంధాన్ని ముస్లిం మతపెద్దలు, ముజావర్ల సమక్షంలో దర్గాలో ఉంచిన గంధంలో కలిపి పూజలు నిర్వహించారు. అనంతరం గంధాన్ని దర్గా ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఈ గంధాన్ని అందుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. గంధోత్సవంలో దేవనూరిలింగం,శ్రీకాంత్, శ్రీను, రాజేందర్, స్వామి, అన్వర్, యాకుబ్, థౌసేఫ్ మరియు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

